# ఎండమావి

రచన: బూరుగుల సుబ్బారావు

"నాకూ ప్రపంచానికీ ఏమీ సంబంధం లేదు. నేను ప్రపంచంతో వేరయి దూరంనుంచి దాని వేషాల్ని చూస్తూ ఉంటా. ఆ సంబంధం కూడా ఎందుకు? అబ్బే దాని పేరు సంబంధం కాదు. నన్ను నేను వాతావరణంలో సరిపోల్చుకొని ఏడుస్తూ, నవ్వుతూ ఎందుకు ఉంటా? ఊహూ, అది సంబంధం ఎలా అయిందీ?

నా కలలు ప్రతి వస్తువులో ఎందుకు నాట్యం చేస్తయి? కనబడే వస్తువులన్నీ నా ఊహా ప్రపంచానికి అద్దాలు ఎందుకు అవుతై? ముళ్ళలో పుట్టి ముళ్లతో వేరుగా మూతి బిడాయించుకొని నవ్వుని ఆపుకోంటూన్న గులాబీ మొగ్గ నా హృదయాన్ని కలిచేసి తీరని శాంతిని ఎందుకు ఇస్తూంది?

"ప్రతి వస్తువునీ నెమరు వేసి నాకు అనుకూలం చేసుకుంటానే? ప్రతివస్తువునీ ప్రజ్వలించి మండుతూన్న ఆరిపోబోయే దీపపు కాంతుల్లో చూస్తానెందుకో? నా ఉద్రేకంలో ఎత్తు పల్లాలు ఉన్నయ్ దేనికి?"

అతని పిచ్చి పుస్తకానికి ఉపోద్ఘాతం అయింది. నా చేతిలో ఒక హృదయం పగిలిపోయిన వాడి డైరీ కాగితాలు ఉన్నాయ్. కార్యరూపం దాల్చని అతన్ని ఉన్నతమైన ఆదర్శాలు, ఉబ్బాటలు చాల ఉన్నాయ్. అతనికి బయటికి రావటం ఇష్టంకాని విషయాల్ని వెల్లడిచేసి అతని హృదయాన్ని గాయపరచటం నా ఉద్దేశ్యం కాదు. తరువాత మూడు నెలలు దాటాక వ్రాసిన డైరీ కాగితపు ముక్కలో చెదల ప్రభావం తగలని అక్షరాలు ఇవిగో—"నా వెన్నెలకి ముందు చీకటి లేదు. రేపటి సూర్యుడిపై మత్తు మందు జల్లేశా. వాడు మొద్దు నిద్రపోతున్నాడు, బహుశః దీర్ఘ నిద్రేమో. ప్రకృతి ఆచారాల్ని తలక్రిందుచేసే శక్తి నాకు ఉంది. నేను వేరే విశ్వసృష్టి చేస్తా...నా శరీరంలోంచి వేడి నెత్తురు పొంగి ప్రవహిస్తూంది. ఆనకట్ట కట్టాలని చూస్తున్నా...రాత్రి కాఫీ హోటల్‌కి టీ త్రాగుదాం అని బయలుదేరి హోటల్ ప్రక్క ఉన్న రోడ్డు పట్టుకొని సముద్రం వడ్డుకి పోయా..."

డైరీలో మధ్య కొన్ని కాగితాలు లేవు. తరువాత ఉన్న కాగితం ఇలా ఉంది — "ఈ వేళటిరోజు కోసం నా జీవిత పుస్తకంలో బంగారపు పేజీని వదులుతా...మధ్యాహ్నం పురోహితుడు అనవసరంగా ఎక్కువ మంత్రాలు చదివి నా కడుపులో ఎలుకల్ని పరుగు తీయించాడు. వాణ్ణి కసి తీరా తిట్టిపోశా. పొద్దుటే కాఫీ త్రాగి, దమ్ముకొట్టి వస్తున్నాడని వాడి గుట్టు బయటపెడదాం అనుకొన్నా......

"రాత్రి పన్నెండు గంటల దాకా స్త్రీలంతా అసహ్యంగా రాగాలు తీశారు. ఆ అమ్మాయి హిందీ పాట బాగా పాడలేక పోయింది. హిందీ వచ్చి వుంటే ఇంకా బాగా పాడి ఉండేది. ఆమె ప్రక్క కూర్చున్న అమ్మాయి చాలా బాగుంది, కాని పాడలేదు. పాటలు రావనుకున్నా ఆ మధ్య కూర్చున్న అమ్మాయిలో సౌందర్యపు పునాదులు తొణికిసలాడుతున్నాయ్. ఆ పాటమంటే పాడనన్న అమ్మాయి ఇప్పుడు ఓ మాదిరిగా ఉన్నా ఆమెలో భవిష్య విశ్వాసం వుంది. ఇంకో ఆవిడ మంగళ హారతి పాడించి ఆవిడకేసి నేను చూసినట్టు ఆవిడ పమిట సర్దుకుంటేనే కాని నాకు తెలీలేదు. ముసిముసి నవ్వులు నవ్వింది. పళ్లు ఎత్తులేకపోతే బాగుండును..."

తరువాత పేజీలో ఏవో పిచ్చి వ్రాత వుంది. అవంతా ఇక్కడ ఎత్తి వ్రాయ తగ్గదికాదు. ఆ వ్యక్తికి స్త్రీ వ్యామోహం ఎక్కువయిందని చెబితే సరిపోతుంది. అదే ధోరణిలో మరో పేజీ ఇలా వుంది—

"నా పెళ్ళాం. నా శరీరంలో సగం ముక్క. ఆమెకోసం నా దేహాన్ని త్యాగం చేస్తా...ఆమె కళ్లలోంచి ఆకాశం తొంగి చూస్తూంది. బుగ్గలు మిసమిస లాడుతున్నాయ్—కొరికేస్తా...

---

జవాబు స్ఫురించడం లేదు. వెర్రిచూపు చూస్తున్నా కళ్లు మూసికొని.

"విశ్రాంతి......" తరవాత లేచి నిలుచొని అన్నాడు "తీసికోండి."

నామీది గౌరవం నాశనమై పోయింది.

తడబడుతూ వెళతాడేం......

"ఆమె నాకు పది రూపాయిల నోటు ఇచ్చింది. వాళ్ల నాన్న ఏమన్నా కొనుక్కోమని ఇస్తే నాకివ్వటం ఏమిటి? పిచ్చి పిల్ల నేను నవ్వా, ఆమె నవ్వలేదు. నేను నవ్వినట్టు ఆవిడకి తెలిస్తే తప్పకుండా తిరిగి నవ్వి ఉండేది. నేను వద్దని ఇచ్చేసినా ఆవిడ బలవంతాన్న నా పర్సులో పెట్టింది. పోనీ సంపాదించే రోజుల్లో వడ్డీతో ముట్టచెబ్దాం అనుకున్నా..."

తరువాత ఆ మనిషి ప్రకృతి ఆచారాల్ని తలక్రిందు చేసినట్టు తేలుతుంది. దీపపు జ్వాలచేత ఆకర్షింపబడ్డ మిడతలాగో, నిప్పుమీద వేలు పెట్టిన పసి కుర్రాడి లాగో అయ్యాను ఆఖరుకి. తరువాత ధోరణి ఇలా ఉంది. కళ్లు మూయకుండా తెల్లవారింది. అమ్మా నాన్న తిట్టారు. తొమ్మిదయినట్టు నాకు తెలీలేదు. వాళ్ళ తిట్లు నాకు తియ్యగా ఉన్నాయ్. అమ్మకీ నాన్నకీ కాళ్ళు పిసుకుతా.

"నేను చిక్కిపోతున్నా' అంటున్నారు అంతా. వాళ్లకి కాళ్ళు బలుస్తున్నై ఏమో...నా పెళ్ళాం "డ్రీమ్ మీ" చాలా బాగా పాడింది. సైగల్ కి తాతలాగ—ఆడది కాబట్టి బహుశః మామ్మలాగ కాబోలు పాడింది...

"ఆవిడ తమలపాకులు నమిలిపెట్టుచుంటే నేను పెటలేదు...తరువాత కాగితాలు ఏమైనాయో తెలీను. మరో పేజీలో ఇలా వుంది—"దగ్గు రోజు రోజూ జాస్తీ అవుతూంది.. డాక్టరు ఊపిరితిత్తులు పాడయినై అన్నాడు..."

స్మృతిరేఖని రేపుకుంటూ వచ్చిన ఏ మధుర స్మృతో, ఏ సంధ్యా రాగమో, ఏ సంధ్యా వీచికో, రేడియో సెట్ లోంచి ఉండి ఉండి ఉబుకు వస్తూ శూన్యంలో, సుఘటిత శరీరంతో నృత్యం చేస్తూన్న ఒక అపూర్వ సర్వాంగ సుందరిని జ్ఞాపకం చేసే ఊంపపు కోతలాంటి గాయిక కంచుకంఠపు ఏ ఏ మధుర గీతికా తరంగమో లేక గుండె గుహలు మనే అఖాతం లాంటి శూన్య ప్రదేశాన్ని ఒక్కసారి విప్పి, తిరిగి నీకు ఏమీ ఫర్వాలేదులే నడుచుకొంటూ పో అని భుజంతట్టి ధైర్యదండాన్ని చేతికి ఇచ్చినట్టు ఉండే ఏ గొప్పగాయకుడి గుండె విడి


**S. S. S.**

భారతదేశమంతా వేనోళ్ళతో చాటుచున్నది.

వినండి!

పువ్వుపువ్వున మధువు పొందవలెదా తేటి అటులే మీరును మీ అల్పార్జనముల సర్టిఫికెట్లలో చక్కజేయండి. కొంగుబంగారము కొంచెము పెరుగును. ఇవిపెరిగి మీకిచ్చు హెచ్చుమొత్తములు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

బుద్ధిమంతుడుచేయు పొదుపరితనము

12 సంవత్సరములలో

| | | | | |
|---|---|---|---|---|
| రు 5 | లు | రు 7-8 | లకు | పెరుగును. |
| రు 10 | లు | రు 15 | లకు | ,, |
| రు 50 | లు | రు 75 | లకు | ,, |
| రు 100 | లు | రు 150 | లకు | ,, |
| రు 1,000 | లు | రు 1,500 | లకు | ,, |
| రు 5,000 | లు | రు 7,500 | లకు | ,, |

దొరకు చోట్లు — పోస్టాఫీసులు, సేవింగ్సు బీరోలు, అధికారముపొందిన ఏజెంట్లు.

A. A. & S. N. S. 9